# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, జిల్లా కార్యాలయం, నెల్లూరు.

జిల్లా మేనేజర్ వారి కార్యాలయము ,నెల్లూరు జిల్లా.

(సెల్ నెం. : 7702003544)

## వాడిన గోనె సంచుల వేలము ప్రకటన .

నెం. సంచుల వేలం/2018-19/01 తేది. .10.2018

యిందు మూలముగా తెలియజేయునది ఏమనగా -

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, జిల్లా కార్యాలయం, నెల్లూరు జిల్లా, గిడ్డంగులలో గల " వాడిన గోనె సంచులు" సంచి ఒక్కింటికి గిట్టు బాటు రేటు నిర్ణయించి, ఎక్కడ ఉన్నవి అక్కడే అమ్ముటకు సంస్థ యాజమాన్యము నిర్ణయిస్తూ ఆసక్తి గల వ్యక్తుల వద్ద నుంచి సీల్డు టెండర్లు కోరడమైనది. సదరు వాడిన సంచుల వివరములు గోదాముల వారీగా సమాచార నిమిత్తము ఈ క్రింద పొందు పర్చడమయినది.

| వ. సంఖ్య | గోదాము పేరు | వాడిన సంచుల సంఖ్య |
|---|---|---|
| 1. | వి.ఆర్.ఆర్.అల్లీపురం,నెల్లూరు | 12,53,667 |
| 2. | మండల స్థాయి గోదాము కావలి | 6,40,701 |
| 3. | మండల స్థాయి గోదాము గూడూరు | 44,403 |
| మొత్తం | | 19,38,771 |

(గమనిక: పైన తెలుపబడిన సంచుల సంఖ్య పెరగవచ్చు మరియు తగ్గ వచ్చును.)

**జిల్లాలో గల మండల స్థాయి గోదాములలోని మొత్తం (19,38,771) సంచులకు ఒకే టెండరు వేయవలయును.** గోదాముల వారిగా వేయరాదు. అట్లు గోదాముల వారిగా టెండర్ వేసిన ఎడల ధరావత్తు (EMD) సొమ్మును స్వాధీనపరుచుకొనబడును.

| | |
|---|---|
| 1.టెండరు ఫారము అమ్మబడు తేదీలు మరియు సమయం (కార్యాలయము పనిచేయు దినములు మరియు సమయములలో) | ది. 02.11.2018 ఉ.10.30 గం నుంచి 12.11.2018_ సా. 05.00 గం. వరకు |
| 2.టెండర్లు స్వీకరించుటకు ఆఖరి తేది మరియు సమయం | ది. 13.11.2018 మ. 03.00 గం. వరకు |
| 3.టెండర్లు తెరువబడు తేది మరియు సమయం | ది. 13.11.2018 సా. 05.00 గం. వరకు |
| 4.టెండర్లు తెరువబడు స్థలము: | జాయింటు కలక్టరు వారి కార్యాలయం, నెల్లూరు జిల్లా. |

5. రూ.2000/- లు (అక్షరాల రెండు వేల రూపాయలు) డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణ ఏ జాతీయ బ్యాంకు / షెడ్యులు బ్యాంకు లోనైనా జిల్లా మేనేజర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ పేరిట నెల్లూరు చెల్లుబాటు అగునట్లు ఏ పని దినములలోనైన ఆఫీసు వేళల యందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, జిల్లా మేనేజర్, నెల్లూరు వారి కార్యాలయములో సమర్పించి షెడ్యులు తో పాటు టెండర్ ఫారములు పొందవచ్చును.

6. రూ.10,00,000/- (అక్షరాల పది లక్షల రూపాయలు) లు డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంకు నుండి పైన తెలుపబడిన వారి పేరున ధరావత్తు నిమిత్తము, ప్రతి టెండరుతో జతపర్చవలయును. అట్లు జతపర్చని టెండర్లు పరిశీలించబడవు. నియమ నిబంధనలు టెండర్ ఫారము నందు జతపర్చడమైనది.

7. సంచి ఒక్కింటికి రు.**6.50/-** కనీస ధరగా నిర్ధారించడమైనది. రు.6.50/-కు తక్కువగా టెండర్ వేసిన యెడల, ధరావత్తు సొమ్ము స్వాధీన పరచుకొనబడును.

8. టెండర్ కేటాయించబడిన తరువాత 20 రోజులలోగా గోనె సంచులను తన స్వంత ఖర్చుల మీద గోదాముల నుంచి తరలించ వలసి యుండును. లేనిచో నిలువ వున్న సంచులకు టెండర్ పొందిన వారు అద్దె కట్టవలయును.

9. టెండర్ పొందిన వారు గోనె సంచులను తరలించని యెడల, ధరావత్తు సొమ్మును స్వాధీన పరచుకొనబడును.

10. ఏ కారణం చూపకుండా టెండర్లలో మార్పుచేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని, పూర్తిగా రద్దు పరచుటకుగాని జిల్లా జాయింటు కలెక్టర్, నెల్లూరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/-

జిల్లా జాయింట్ కలెక్టర్,
మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, నెల్లూరు.

జిల్లా మేనేజర్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, నెల్లూరు

P.T.O.